# స్నేహబంధం



షాజాదా బేగం

స్పీడ్‌గా టైప్ కొడుతున్న ముంతాజ్ వైపు తదేక దృష్టితో చూస్తున్నాడు సమీర్. అందరి దృష్టి ఆమెవైపే వుంది. ఆమె ఆ ఆఫీసులో ప్రవేశించి యిప్పటికి నెలరోజులు గడచిపోయాయి. ఆమె పట్ల ఆ ఆఫీసులో అందరికీ గౌరవాభిమానాలున్నాయి. ఎర్రంచు తెల్లచీర కట్టుకొని, ఆ అంచుకు మ్యాచ్ అయ్యేలా ఎర్ర జాకెట్టు ధరించింది. మెడలో తెల్లపూసల దండ అందంగా అమర్చివుంది. ఫ్యాన్‌గాలికి ఆమె నుదుటిపై ముంగురులు హాయిగా నాట్యమాడుతున్నాయి. సున్నితమైన ఆమె చేతివ్రేళ్ళు 'కీ' బోర్డుమీద విసుగు చెందని విక్రమార్కునిలా పనిచేస్తున్నాయి. టయిమ్ ప్రకారంగా వచ్చి, అవసరానికి మించి మాట్లాడని ఆమె గంభీరతను, కార్యదీక్షను చూచిన వారందరికీ ఆమె పట్ల సదభిప్రాయం వుంది.

సరిగ్గా లంచ్ టైమయింది. అందరూ సీట్ల నుండి లేచారు. సమీర్ మెల్లగా లేచి, ఆమె సీట్ వద్దకు నడిచాడు.

"మిస్ ..." అంటూ పిలిచిన అతని కంఠంలో ఏదో ఆత్మీయత, ఆరాధన యిమిడి వున్నాయి.

"ఏమిటి" అన్నట్లుగా చిరునవ్వుతో అతని వైపు చూసిందామె

తిరిగి మాట్లాడటానికి కాస్త తడబడ్డాడు సమీర్

"మీరేమీ అనుకోకపోతే .. నాతోపాటు క్యాంటీన్‌కు వస్తారా ?"

సమాధానం కోసం నిలబడ్డాడతను ఈసారి ఆమె తటపటాయించింది. సభ్యతగా ఉండదని టైప్ చేసిన కాగితాలు ఓ ప్రక్కన సర్ది పెట్టి లేచి నిలబడింది ముంతాజ్.

ఇద్దరూ కలిసి క్యాంటీన్ వైపు నడవసాగారు

"మీరేమీ అనుకోకపోతే ఒక్కమాట ... మీరీ ఉద్యోగం ఎందుకు చేస్తున్నారు ?" ప్రశ్నించాడతను

"అందరూ ఎందుకు చేస్తుంటారు ? నా అవసరాన్నిబట్టి నేను జాబ్ చేస్తున్నాను. ఈ రోజుల్లో ఉద్యోగం ఒక్క పురుష లక్షణమే కాదుగా?" ఎదురు ప్రశ్నవేస్తూ నవ్విందామె.

ఆమె మాటల్లో నిజం వుంది. ఈ నవ నాగరిక ఆధునిక యుగంలో ఉద్యోగం కేవలం పురుషులకే ప్రత్యేకింపబడిలేదు. చేయగల సమర్థత, చేయవలసిన అవసరం వుండి అవకాశం లభిస్తే స్త్రీలు కూడా పురుషులతోపాటుగా ఉద్యోగాలు చేయవలసి వుంటుంది. సమీర్ మళ్ళీ మాట్లాడలేకపోయాడు. ఇద్దరూ కలసి కాఫీ త్రాగారు. తిరిగి వస్తూ అన్నాడు సమీర్, "మీరేమీ అనుకోలేదు గదా ... అదే ... మిమ్మల్ని ఉద్యోగ విషయంలో ప్రశ్నించినందుకు."

"అందరూ అడిగే మాటే మీరూ అడిగారు. ఇందులో అనుకోవలసినది ఏమీలేదు." అంటూ నవ్వింది ముంతాజ్.

ఆ మాటతో సమీర్ హాయిగా రిలీఫ్ పొందాడు.

*   *   *

ఆనాటి నుంచి సన్నిహితులైన వారిద్దరి మధ్య స్నేహం ప్రణయంగా మారింది. పలకరింపుగా నవ్వే ఆమె మోములో ఎన్నెన్నో అందాలను చూశాడతను. ఆ అందాలన్నింటినీ తన హృదయంలో పదిలంగా దాచుకున్నాడు. తన గుండెల్లో ఆమెపట్ల పెంచుకున్న ప్రేమను ఆమె ముందొకనాడు వ్యక్తపరచాడు. "తాజ్ .. మన యీ స్నేహాన్ని ఓ పవిత్రమైన బంధంగా మలుచుకొని, ఒకే బాటలో యిద్దరం కలసి పయనిద్దాం. తాజ్ ... నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఏమంటావ్ ?"

"సమీర్...త్వరపడి నిర్ణయాలు చేసుకోవడం వేరు. పెళ్ళి చేసుకొని ఆ తర్వాత బాధపడటంవేరు. ఒక్కోసారి మనం చేసుకొనే నిర్ణయాలు ఆ తర్వాత విషవలయాలుగా మనసుల్ని ఛేదిస్తూవుంటే బ్రతకలేము కూడానూ ... రేపు ఆదివారం ... నీకో విషయం చెప్పాలి. అంతేకాదు ... నీ నిర్ణయానికి నా సమాధానం కూడా అక్కడే చెప్పాలి. అందుకనే రేపు ఉదయం ఆరుగంటలకు నీవు నాతోపాటు ఓ చోటుకు రావాలి." అంటూనే ఆమె బస్సెక్కి వెళ్ళిపోయింది.

"నా ప్రేమకు తగిన సమాధానం చెబుతానంటూ ఈ హాస్టల్‌కు తీసుకొచ్చావేమిటి ?" ఆశ్చర్యపోతూ అన్నాడు సమీర్. ఆ ప్రశ్నకు సమాధాన మివ్వవలసిన ఆమె ఒక పసిపాప రాకకోసం ఎదురుచూస్తూ వుంది.

"తాజ్ .. ఏమిటి యీ నిశ్శబ్దం ?" ఆమె మౌనాన్ని భరించలేక మళ్ళీ ప్రశ్నించాడు సమీర్. ఇంతలో వార్డెన్‌తోపాటుగా వచ్చిందో ఆరేళ్ల పాప.

వార్డెన్‌కు విష్ చేసింది ముంతాజ్. రాగానే ఆ పాప ముంతాజ్‌ను చుట్టేసుకొంది. ముంతాజ్ కనుకొనలలో నీళ్ళు నిలిచాయి. "బేబీ... బీనా బాగున్నావామ్మా ! ఇదిగో మ్రాడూ నీకోసం కేక్ తెచ్చాను. ఇదిగో స్వీట్స్ బాక్స్. బాగా చదువుకుంటున్నావు కదూ... అన్నిట్లోనూ ఫస్ట్‌గా వుండాలి బేబీ .. యీ అంకుల్ నిన్ను చూడడానికి వచ్చారు. విష్ చేయ్ బీనా."

"గుడ్ మార్నింగ్ అంకల్" ముద్దు ముద్దుగా విష్ చేసి, ముంతాజ్‌తో ఏవేవో కబుర్లు చెప్పసాగింది బీనా.

ఆ చిన్నారి ముద్దు పలుకులను ముచ్చటగా వింటూ ప్రక్కనే మరో వ్యక్తి ఉన్నాడనే సంగతిని మరచిపోయింది ముంతాజ్. సమీర్ యిబ్బందిగా కదిలాడు. ఇంతలో వార్డెన్ వచ్చి టైమయిందనే సరికి, బీనా ముంతాజ్‌ను వీడలేక వార్డెన్‌తోపాటుగా లోపలికి వెళ్ళిపోయింది. సమీర్, ముంతాజ్ బయటకు కదిలారు.

* * *

"తాజ్... ఆ పాప ఎవరు ? నీకూ, ఆ పాపకూ ఏమిటి సంబంధం ? ఏమిటో నీ వ్యవహారం నాకేమీ నచ్చడంలేదు. నీ జీవితానికి ఆలంబనగా నీకో పాప కూడా ఉన్నట్లుగా ముందే నాకెందుకు చెప్పలేదు ?" సమీర్ యీసడింపుగా అన్నాడు.

"ఫర్ గాడ్స్ సేక్ స్టాపిట్ సమీర్... స్టాపిట్. ముందూ వెనకా ఆలోచించకుండా అలా అనకు. ముందు నీకు నా గురించిన అన్ని విషయాలూ చెబుతాను ఆ పాపకూ నాకూ ఉన్న జీవితాను బంధం ఎలాంటిదో కూడా నీకు తెలియచేస్తాను. అందుకనే నిన్ను కూడా ఆ పాప దగ్గరకు తీసుకెళ్ళాను సమీర్.. నేను చెప్పేదంతా సరిగ్గా విను. ఆ తర్వాత ఓపిగ్గా ఆలోచించి, సరయిన నిర్ణయానికి రా . త్వరపడకు నిదానంగానే ఆలోచించు ఆ తర్వాత నీవెలాంటి నిర్ణయం తీసుకున్నా నేనేమీ బాధపడను" అంటూ అతని వైపు చూసింది.

"ఏమిటో! నీవు చెప్పేదేమిటో. .చేసేదేమిటో ఏమీ అర్థం కాకుండాపోతోంది. ఏం చెబుతావో చెప్పు" అంటూ ఆమె కెదురుగా యిసుకలో కూర్చుంటూ సాగర తరంగాలను తదేకంగా చూస్తూ వింటున్నాడు సమీర్. ఆమె . చెప్పసాగింది. 'ఇదేదో పెద్ద కథలానే వుందే' అనుకున్నాడు సమీర్.

* * *

"ఈ రోజు అక్కడికి వెళ్ళకపోతేనేం ?" ఈ ప్రశ్న ఎప్పుడూ నేను హ్యాండ్ బ్యాగ్ తీసుకొని బయటకు కదలబోయే సమయంలో అక్కయ్య వేస్తూవుంటుంది తనకు తెలుసు, నా దినచర్యలో అది ఒక భాగమని. అయినా అలవాటుగా అడిగి, నా నిశ్శబ్దాన్నే సమాధానంగా తీసుకుంటుంది మా యిద్దరి యీ అలవాటుకు కారణం. సుధేష్ణ, మంజుల, రుక్మిణీలు నేను అక్కయ్య దగ్గరే వుండి బి.ఏ చదువుతున్నాను. సుధేష్ణవాళ్ళతో నా పరిచయం కలగడం కూడా అక్కయ్య ద్వారానే. అక్కయ్య బాబు రవి చదివే కాన్వెంటులో సుధేష్ణ మొదట టీచర్‌గా జాబ్ చేసి, ఆ తర్వాత రిజైన్ చేసింది సుధేష్ణకు బదులుగా మంజుల టీచర్‌గా ఆ కాన్వెంటులో పని చేస్తున్నది. సుధేష్ణ జీవితంలో దగాపడినట్లు అక్కయ్య చెప్పింది. కాని అదేమిటో నాకు తెలియదు. రుక్కు, మంజుల ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురూ స్నేహితులయ్యారు. బాబు చదువు గురించి తెల్సుకోవడానికి అక్కయ్య సుధేష్ణ వాళ్ళింటికెళ్ళింది. అక్కయ్యతో పాటుగా నేనూ వెళ్ళాను. అప్పుడే ఆ ముగ్గురితో నాకు స్నేహమయింది ఆ రోజునుండి ఆ ముగ్గురితో నేను చేరిపోయాను. సుధేష్ణ మాటల్లోని గంభీరత; మంజులలోని విజ్ఞత; రుక్కు చిలిపితనం నన్ను బాగా ఆకర్షించాయి. ప్రతి సాయంత్రం సుధేష్ణ వాళ్ళింటికెళ్ళి, ఆ ముగ్గురితో కలిసి సంభాషించడమంటే నాకెంతో యిష్టం నేను అక్కడకు వెళ్ళబోయే సమయంలో అక్కయ్య "రోజూ అక్కడికి వెళ్ళకపోతేనేం ?" అని అంటూనే వుంటుంది. కొన్ని పరిచయాలు విడిపోని స్నేహబంధాలైతే మరికొన్ని నాటాతటనే విడిపోయే తాత్కాలిక స్నేహాలు మాది విడిపోని స్నేహం. ఆ విషయం అక్కయ్యకు బాగా తెలుసు. అక్కయ్యతో చెప్పి సుధేష్ణ వాళ్ళింటికి బయల్దేరాను

* * *

సుధేష్ణ ఒక్కతే బాల్కనీలో కూర్చొనివుంది. నా రాకను గమనించలేదు కాబోలు, ఏదో ఆలోచిస్తూ వుంది. ఆమె కళ్ళల్లో తడి. విషయమేమిటో నా కర్థం కాలేదు. 'హల్లో' అంటూ పలకరించాను. నన్ను చూసి నవ్వింది. ఆ నవ్వులో అర్థంకాని ఏదో బాధ. "ఎంతసేపయింది వచ్చి ?" నన్నడిగింది సుధేష్ణ. "ఇప్పుడే" అన్నాను. ఇద్దరం ఒకేసారి టైం చూసుకున్నాము ఐదున్నరయింది సుధేష్ణ ఎవరికోసం చూస్తోందో నాకూ తెలుసు. ప్రతి రోజూ సాయంత్రం సుధేష్ణ వాళ్ళింటికి రుక్కు, మంజుల వస్తారు మా నలుగురి మధ్య ఎన్నెన్నో కబుర్లు, చలోక్తులు సమయం తెలియకుండా సాగిపోతూవుంటాయి.

మంజుల, రుక్మిణి గేటు తీసుకొని లోపలికి వచ్చారు. రుక్కు వస్తూనే ఫ్లాస్కులోని కాఫీ కప్పుల్లో పోసి, మా ముగ్గురికీ యిచ్చి తనూ తీసుకుంది.

"ఏమిటే యింతాలశ్యం ?" అంటూ మంజుల వైపు చూసింది సుధేష్ణ.

"మంజు విధి నిర్వహణ అంటూ మమ్మల్ని మరచిపోతూవుంటే, ఇదిగో యీమెను బ్రతిమలాడి, బుజ్జగించి, ఆ పుస్తకాల దొంతరనుండి బయటకు లాగి యిక్కడకు తీసుకొచ్చేసరికి తాతలు దిగివచ్చారు" అంతే కదూ. . అన్నట్లు మంజువైపు చూసింది రుక్కు

"మరచిపోవడమంటూ ఏమీ లేదు గాని ... పేపర్స్ దిద్దుతున్నాను. ఇంతలో రుక్కు వచ్చి, స్నేహం మీద పెద్ద లెక్చరిచ్చింది. అదే మా ఆలశ్యానికి కారణం." మంజుల చెప్పింది.

"సుధా... యిప్పటికే బాగా ఆలస్యమైపోయింది ఇంకా కబుర్లు మొదలెడితే, తరిగేవి కావు పిక్చర్‌కి టైమయింది వెళ్దామా ?" రుక్మిణి అన్నది

"రుక్కూ, ఈసారికి నేను రాను మీరు ముగ్గురూ వెళ్ళండి." సుధేష్ణ మాటలు లెక్క చెయ్యకుండా "ఈ రోజు ఎవరు రాకపోయినా నేను ఒప్పుకునేది లేదు. 'బడిదీదీ' ఈ రోజుతో ఆఖరు. అందరూ రావల్సిందే" అంటూ రుక్మిణి ఖచ్చితంగా చెప్పేసింది.

"ఉహుం నీవు అలిగితే నేను చూడలేనుగాని, వస్తాను సరేనా ?" సుధేష్ణ ఒప్పుకుంది

"అమ్మయ్య . ఇపుడెంతచక్కా చల్లగాలి వీస్తూందో!" రుక్కు మాటలకు నాకు నవ్వు వచ్చింది. సుధేష్ణ కూడా నవ్వాపుకోలేకపోయింది. "ఏం ? యిప్పటివరకూ వడగాడ్పుల్లో కూర్చుని ఉన్నావేమిటి ?" అంటూ మంజుల కూడా కిలకిలా నవ్వేసింది. నలుగురం కలసి సినిమాకు వెళ్ళాము. దారంతా రుక్మిణి జోక్స్ వేస్తూ నవ్విస్తూనే వుంది. ఆ రోజు ఎంతో ఆనందంగా గడచిపోయింది.

* * *

మరునటి రోజు నేను సుధేష్ణ వాళ్ళింటికి వెళ్ళేసరికి రుక్కు, మంజు జన్మల గురించి తీవ్రంగా చర్చించుకుంటున్నారు. మంజుల అంటూంది, "జన్మలనేవి ఉండే వుండాలి." "జన్మ అనేదిలేదు. మనిషి పుట్టుక, చావు; ఈ రెండింటి మధ్య కాలంలో మనిషిలో కలిగే మంచి ప్రవర్తనే జన్మ అంటాను" రుక్మిణి వాదన అది. "అయినా ఎపుడూ కార్యదీక్షతలో వుండే నీవు యిలాంటి ప్రశ్నలు వేసి, మమ్ముల దండించుట నీకిది భావ్యమా ? మైడియర్ గురోత్తమా మరియు ప్రియమిత్రమా ?" అంటూ రుక్మిణి అనేసరికి, మంజుల సీరియస్‌గా అయిపోయి, "మైడియర్ రుక్కూ ! నాకు ఖచ్చితమైన ఆన్సర్ కావలోయ్. ఈ ప్రశ్నకు కారణమైతే చెప్పలేనుగాని...అయినా... మనం అపుడపుడూ న్యూస్‌పేపర్లో చూస్తూ వుంటాము కదా . ఎవరో అమ్మాయి తానెన్నడూ చూడని ప్రదేశం గురించి వివరంగా చెప్పి, అక్కడి విషయాలన్నీ చెప్పి . తాను క్రిందటి జన్మంలో ఎక్కడ, ఎపుడు పుట్టిందో కూడా చెప్పిందని. ఈ వార్తలన్నీ నిజాలు అయినపుడు; మరి పునర్జన్మ అనేది వుందనే విషయం కూడా సత్యమేగా ?" మంజుల వాదనలో సత్యముందని నాకనిపించింది. అప్పుడన్నాను నేను "నిజమే .. మంజూ ... ఒక్కోసారి ఏ కారణము లేకుండా అపరిచితుల్ని

## సామాన్యుడి సరదా

అవసరం తీర్చేది
ఏ మతమైనా
—అది సమ్మతం
ఆకలి తీర్చేది
ఏ కులమైనా
—అది అనుకూలం.
మతం ఏదైతేనేం ?
కులం ఏమైతేనేం ?
నామతం సమ్మతం.
నాకులం అనుకూలం.

—కాశీపాతం లింగన్న

చూసి, ఎంతో ఆత్మీయంగా, అభిమానంగా పిలవుతూవుంటాం. అలా అన్పించడంలో ఈ జన్మ జన్మల బంధం ఏదయినా వుంటుందేమో ?''

రుక్మిణి ఏవో ఆలోచనల్లోంచి తేరుకుంటూ, ''డియర్ ఫ్రెండ్స్. మీ వాదంలో బలముంది.. కాని నాదో చిన్న సందేహం. జన్మలే గనకవుంటే గతించిన మహాత్ములు మళ్లీ మళ్లీ అవతరించితే, ఈ జనం బాగుపడే అవకాశం ఉండేది కదా .. '' అంది.

''నో నో . ఒకసారి వెలుగు నిచ్చి, కాలిపోయిన వత్తి మళ్లీ మండలేదు మరో క్రొత్త వత్తి కావలి మహాత్ములు ఒకసారి వెలిగించిన దీపాన్ని ఆరిపోకుండా కాపాడు కోవడం మనందరి విధి. అందుకోసం మళ్లీ మళ్లీ వాళ్ళు పుట్ట నవసరంలేదు. వాళ్ళు చూపించిన బాటనే అనుసరిస్తే ఒక్క జన్మతోనే జీవితాన్ని సార్థకం చేసుకోగలగాలి '' అప్పటివరకూ మౌనంగా వుండి ఒక్కసారిగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన సుధేష్ణ మాటల నెవ్వరూ ప్రతిఘటించలేక పోయారు కొద్ది క్షణాలవరకూ మా మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది

''మంజూ . యింతకూ నీ పెళ్ళి ప్రసాద్‌తోనే కదా నిశ్చయమైంది మరి అతనొస్తేనే అమెరికా వెళ్ళిపోతావా ?'' నిశ్శబ్దాని కంతరాయం కల్గిస్తూ అన్నది రుక్మిణి.

''ఉవును ... యింకా రెండునెలల టైముంది నేను అమెరికా వెళ్ళడానికి సుధా తిరుపతిలో నా పెళ్ళి. నీవు రానంటూ ఏ వంకలూ పెట్టకు ముందే చెబుతున్నాను ముంతాజ్! మీరూ తప్పకుండా రావాలి.''

''ఏమ్మా! నేను రానక్కర్లేదా ?'' మూతి మూడు వంకరలు తిప్పింది రుక్మిణి.

''నీవు రాకుండా నా తరుపున ఏ శుభ కార్యమూ జరగదు రుక్కూ ఆ విషయం నీకూ తెలుసు.''

''ఆఁ! యిపుడలానే అంటావు శ్రీవారితో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తూ యీ రుక్కును మర్చిపోతావు.''

రుక్మిణి మంజూలను ఆటలు పట్టిస్తూంటే రుక్కువైపు ఆప్యాయంగా చూస్తూ సుధేష్ణ మెల్లగా నవ్వుకుంది. రుక్మిణి ఛలోక్తులతో, కొంటె మాటలతో మంజు బుగ్గలు ఎరుపెక్కాయి అలా నవ్వులతో ఆ రోజంతా గడచిపోయింది

* * *

అరుణిమను పాల్చిన ఆకాశం ఎంతో రమణీయంగా కన్పిస్తోంది. ఆకాశంలో పక్షులు గుంపులు గుంపులుగా ఎగురుతూ తమ తమ నివాసాల్ని చేరకుంటున్నాయి. ప్రకృతి ఎంతో ఆహ్లాదకరంగా వుంది - ఇలాంటి సమయాల్లో స్నేహితులతో కలసి గడపడమంటే నాకెంతో యిష్టం గబగబ పడక ప్రారంభించాను. 'హమ్మయ్య' ఎలాగోలా చేరుకున్నాను. నేను వెళ్లేసరికి సుధేష్ణ నవ్వుతూ మంజుతో ఏదో చెబుతోంది.

''ముంతాజ్ ! కమాన్... మంజు కథ వ్రాస్తానంటోంది మంచి ప్లాట్ కావాలిట.'' సుధ మాటలకు నవ్వుతూ,

''ఒక భావుకురాలు కథ వ్రాయాలనుకుంటే, దానికి ఒక జిజ్ఞాసి ప్లాట్ కావాలని నన్ను కోరడమా ?! మీరిద్దరూ కలిస్తేనే మహాకావ్యం అవుతుంది గదా !'' అన్నాన్నేను. నా మాటలకు సుధేష్ణ నావైపు అదోలా చూసింది.

''ఏమీ తెలియనట్లు కేవలం ప్రేక్షకురాలిగానే ఉండే నీలో, ఎన్నో ఉన్నత భావాలు దాగివుంటాయి. తాజ్ ! అవే మా కథకు కావల్సింది.''

''నో ..నో . నన్నా రంగుల వలలో యిరికించ వద్దు నన్ను ప్రేక్షకురాలిగానే వుండనివ్వండి.'' అన్నాను

''హాయ్ హాయ్ హాయ్ ఏవిటా గుసగుసలు, నాకూ కాస్త చెబుదురూ'' అంటూ వచ్చింది రుక్మిణి.

''మంజు వ్రాసే కథకి ప్లాట్ కావాలట . నీవు చెప్పు రుక్కూ'' అన్నాను.

''వాట్ ? వాట్ ? ఊహావాదికి, వాస్తవవాదితో పనేమిటోయ్ ? మంజూ నీ కలాన్ని నీ ఊహకు అందినట్లు సాగించేయ్ '' సలహా యిచ్చింది రుక్మిణి!

''ఏదో ఒకటి వ్రాస్తానుగానీ రుక్కూ తమరీ రోజింతాలశ్యంగా వేంచేశారేం ?'' అడిగింది మంజుల

''ఏవో కలల్లో విహరిస్తూంటే ఆలస్య మైందన్న విషయం నాకు తట్టనేలేదు ఆ కలలో మంజువంటి దేవకన్య తన చెలికత్తెలతో గగన మార్గాన విహరిస్తూంటే ఓ నవ యువ మన్మధుడు మంజు కోసమని పైకెగరబోయి, ఎగరలేక క్రింద పడి కాలు విరగ్గొట్టుకున్నాడు అపుడా యువకుణ్ణి చూసి మంజు నవ్వుతూ వుంటే, ఆ నవ్వు మరీ మరీ చూడాలన్పించి ఆ కలనలానే పొడిగిస్తూ కళ్ళు మూసుకొని పడుకున్నాను.'' అంటూ రుక్మిణి మళ్లీ ఏదో స్ఫురించినట్లు ''హాయ్.. గుడ్ ఐడియా మంజూ! నా యీ కలనే కథగా మలచు.. యిక చూసుకో ఆ కథ కోటానుకోట్ల పాఠకులనుత్తేజ పరుస్తుంది'' గట్టిగా అన్నది రుక్కు.

రుక్కు మాటలు .. ఆ అభినయం చూస్తూంటే మంజుకు నవ్వాగలేదు. ''ఇంతకూ ఆ నవమన్మధుడు తమరేనేవిటీ ?'' అంటూ నవ్వింది మంజుల

సుధేష్ణ మోముపై చిరునవ్వు తొణికిస లాడుతూంది.

''రుక్కూ... రేపు మా వాసవి వస్తూంది.


## జాతీయ భాషా సమైక్యతా గ్రంథములు

తెలుగు భాష మాత్రము చదవగలిగినవారు యితర రాష్ట్రములకు పోయి ఆ దేశములో స్థిరపడిన తరువాత వ్యాపారము గాని, విద్యా సంస్థలయందు గాని, ఉద్యోగ సంస్థలయందు గాని ఆ దేశ ప్రజలతో వ్యవహరించుటకు కష్టపడేవారికి, దినచర్యకు ఉపయోగించే వార్తలు చేర్చి, సులభంగా వ్యాకరణ లోపం లేకుండా వ్రాయడానికి, చదవడానికి మరియు ఆ దేశ ప్రజలతో తేలికగా వ్యవహరించుటకు, ఈ క్రింద వివరించబడిన ఉత్తమ గ్రంథములు.

| | వెల రూ | | వెల రూ. |
|---|---|---|---|
| 30 రోజులలో హిందీ భాష | 4-50 | 30 రోజులలో మరాఠి భాష | 4-50 |
| 30 రోజులలో కన్నడ భాష | 4-50 | 30 రోజులలో గుజరాతీ భాష | 5-50 |
| 30 రోజులలో మలయాళ భాష | 4-50 | 30 రోజులలో ఒరియా భాష | 5-50 |
| 30 రోజులలో సంస్కృత భాష | 5-50 | 30 రోజులలో ఉర్దూ భాష | 5-50 |
| 30 రోజులలో ఆంగ్ల భాష | 7-50 | 30 రోజులలో తమిళ భాష | 4-50 |
| 30 రోజులలో బెంగాళి భాష | 4-50 | 30 రోజులలో పంజాబి భాష | 5-50 |

ఆంగ్ల సంభాషణం - తెలుగు వెల రూ 7-30

మీరు పుస్తకాలకు ఆర్డర్ చేసేటప్పుడు పుస్తకాల వెలలో తప్పనిసరిగా సగం అడ్వాన్సుగా పంపాలి. మిగతా సొమ్ముకు వి.పి.గా పంపుతాము.

Also learn all our National Languages in 30 days through your mother tongue

Balaji Publications

ఇటీవలే పెళ్ళిగాం వచ్చింది రేపొస్తున్నట్లు." సుధేష్ణ చెప్పగానే, రుక్కు, మంజుల పరమానంద భరితులయ్యారు. సంభాషణ వాసవి వైపు మళ్ళింది.

"మీకు... వాసవి అసలు తెలియదు కదూ! సుధేష్ణకు చెల్లెలి వరసవుతుంది. దూరపు చుట్టమే అయినా... చుట్టరికాల్ని మరపించే బాంధవ్యముంది. రేపు చూస్తారుగా." అంటూ వాసవి గురించిన కొన్ని విషయాలు నాతో చెప్పింది రుక్కు. వాళ్ళ కబుర్లు వింటూంటే నాకు వాసవిని ఎప్పుడు చూస్తానా ? అనే ఆతృత పట్టుకున్నది. వాసవి రాకకోసం నేనూ ఎదురు చూడసాగాను.

*    *    *

ఆ మర్నాడు ఎంత తీరిక చేసుకుందామన్నా నాకు వీలుపడలేదు. ఏ మాత్రమూ పరిచయం లేని వాసవి రాక కోసం నా మనస్సెందుకింత ఆతృత పడుతోంది ? ఎన్ని జన్మల బాంధవ్యమిది ? తల్చుకునే కొలది నాకు నవ్వు వచ్చింది.

"ఏమిటో! దీనికి యీ వూరు వచ్చినప్పటి నుంచీ పిచ్చి ఎక్కిందిలా వుంది ? నీలో నువ్వే నవ్వుకుంటావేం ? నాకూ చెబుదూ ... నవ్వుతాను ..." అక్కయ్య మాటలు విని మళ్ళీ నవ్వుకున్నాను.

"నిజమే ... యిక్కడకు వచ్చిం తర్వాతే నాలో ఏదో మార్పు. సుధేష్ణతో నా పరిచయం ... మంజూ, రుక్కూల స్నేహం. వాళ్ళ భావాలు, మాటలు నన్ను ఏదో తీరానికి చేరుస్తున్నాయి. ఆ ముగ్గురి స్నేహంలో నేనొక ప్రేక్షకురాలిగా వుంటూ మహదానందపడిపోతూ వున్నాను. ఆ ముగ్గురికీ నేనంటే ఎంతో అభిమానం. ఇపుడు మరో నూతన వ్యక్తితో నాకు పరిచయం కాబోతోంది." ఇల్లు కదలడానికి వీల్లేకుండా చుట్టాలు వచ్చారు. బయటికి వెళ్ళడానికి వీల్లేనంత సందడిగా వుంది యింట్లో. రెండు రోజులలాగే అన్య మనస్కంగా గడిపాను. మరుసటి రోజున యిల్లు కదిలాను. సుధేష్ణ వాళ్ళింటికి చేరుకొన్నాను. గేటు తీసుకొని లోపలికి ప్రవేశించాను. లోపలికి ప్రవేశించిన నా అడుగులు టక్కున ఆగిపోయాయి. నాకెంతో యిష్టమైన పాట. "సుహానా సఫర్ ఔర్ ఏ మౌసమ్ హసీ." వీనులవిందుగా వినిపిస్తూవుంది. అలాగే చాలాసేపటి వరకు వింటూ నిలబడి పోయాను. ఇంతలో పాట ఆగిపోయింది. "నమస్తే... మీరేనా ముంతాజ్ !!" అన్నదా యువతి నా వైపు చూస్తూ. బహుశా వాసవియేమో అనుకొన్నాను. అదే మాట ఆమెతో చెప్పాను. నవ్వుతూ తలూపి, "రండి ... మీరనుకొంటున్న వాసవిని నేనే ... బై ది బై ... మా సుధేష్ణక్కయ్య ద్వారా మీ గురించి విన్నాను. లోపలికి రండి." అంటూ లోపలికి దారితీసింది. పద్దెనిమిదేళ్ళుంటాయేమో సన్నగా, నాజూగ్గా వుంది వాసవి. లోపల సుధేష్ణ, మంజుల కూర్చొనివున్నారు. "తాజ్ ... ఇదే మా వాసవి ... మీరు రెండ్రోజుల్నుండి కన్పించటమే మానేశారు..." అంటూ సుధేష్ణ వాసవిని నాకు పరిచయం చేసింది. వాసవి ఎక్కువగా మాట్లాడదు. మాట్లాడే ఆ కొద్దిక్షణాలైనా ఎంతో అమూల్యమైనవి.

"రుక్కు రాలేదేం ?" మంజుల నడిగాను.



## లండన్‌లో తెలుగు వెలుగు

"లండన్‌లో తెలుగు వెలుగు ఈనాటిది కాదు. బ్రిటిష్ మహారాణి మణి కిరీటం మీద కోహినూర్ మహావజ్రమే దీనికి నిదర్శనం. ఆ వజ్రం తెలుగు వజ్రం. ఆ వెలుగు తెలుగు వెలుగు."

నవంబరు లండన్ వై. ఎం. సి. ఏ. మహాత్మాగాంధి మెమోరియల్ హాల్లో 'ఆంధ్ర సాంస్కృతిక సంఘం' యాజమాన్యంలో జరిగిన సాహిత్య సభలో డా. పురిపండా అప్పలస్వామి ఉపన్యసిస్తూ పై మాటలు చెప్పారు.

తరువాత శ్రీ శ్రీ గారు ప్రసంగిస్తూ "హిందూ దేశంలో హిందీ మాతృభాషగా మాట్లాడే వారికంటే తెలుగు మాట్లాడేవారే హెచ్చు. ఇండియా జాతీయ భాషకి తగిన అర్హత ఒక్క తెలుగు భాషకే వుంది" అన్నారు.

తెలుగు జిల్లాలలో కలెక్టరుగా పనిచేసిన జె. పి. ఎల్. గ్విన్‌గారు సభకి అధ్యక్షత వహించారు. శ్రీ గ్విన్ తెలుగు వాడుక భాషకు వ్యాకరణం రాశారు. అది అచ్చులో వుంది. ఇప్పుడు వాడుక భాషకు నిఘంటువు కూడా రాస్తున్నారు.

డా. గూటాల కృష్ణమూర్తి అధ్యక్షులనూ, వక్తలనూ పరిచయం చేశారు. ఉపన్యాసాల తరవాత పురిపండా, శ్రీ శ్రీగార్లు తమ కవితలు వినిపించారు. వారికి ఆంధ్ర సాంస్కృతిక సంఘం వెండి ఫలకాలు బహూకరించి సన్మానించింది.

శ్రీమతి హరవంటి ఇందిరగారి గానంతో సభ ఆరంభమయింది. డా. పురిపండా, శ్రీ శ్రీగార్లు ఇంగ్లాండులో సాహిత్య పర్యటన సాగిస్తున్నారు.

"రుక్కు చింతలపల్లికి వెళ్ళింది. మీకు తెలీదు కదూ! రుక్కు గ్రామసేవిక. అప్పుడప్పుడు ఇలాంటి టూర్స్ వుంటాయి."

మంజుల చెప్పగానే నా ఆశ్చర్యానికి అవధుల్లేవు. స్వచ్ఛమైన నవ్వులు పంచిపెట్టే చిలిపి రుక్కు ఉన్నత భావాలుగల సంస్కర్త. గ్రామసేవిక ... నా ఆశ్చర్యాన్ని తెలియజేశాను. అపుడు సుధేష్ణ చిన్నగా నవ్వింది.

"రుక్కుకు ఎవ్వరూ లేరు. ట్రైనింగ్ కూడా అయింది. రుక్కుకు యిలాంటి కార్యక్రమాలు చేపట్టడమంటే చాలా యిష్టం. రుక్కువాళ్ళ బాబాయి తన దగ్గరకు వచ్చి ఉండమంటే కూడా ఒప్పుకోలేదు. "ఎంతకాలం నా బరువు మోస్తావు బాబాయ్! నేను నా కాళ్ళమీద నిలబడి నాలాంటి వారికి చేయూత నివ్వగలిగాలి నేను" అని బాబాయి మాటలను నిరుత్తరంగా త్రోసిపుచ్చింది." అంటూ సుధేష్ణ రుక్కు గురించిన నా సందేహాల్నింటినీ తీర్చివేసింది. నాకుమటుకు చాలా ఆశ్చర్యంగానే వుంది. ఈరోజు రుక్కుపట్ల నాకు గల అభిప్రాయం మారిపోయింది. అయినా ఆ అపరిచిత ప్రాంతంలో ఎలా ఉండగల్గుతుంది రుక్కు ?! మళ్ళీ నా సందేహాన్ని వ్యక్తం చేశాను. అప్పటి వరకూ మౌనంగా వున్న వాసవి పెదవి విప్పింది.

"ఈ జీవిత ప్రవాహంలో జీవులు ఎక్కడ ఆగిపోతారో ఎవరికి తెలుసు ? లభ్యమైన యీ జీవన కాలంలోనే జీవన లక్ష్యాన్ని సాధించుకోగలగాలి. పరిస్థితులకు తలవంచకుండా నిర్ణయించుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. అటువంటి లక్ష్య సిద్ధికి సన్నద్ధులయ్యే వాళ్ళంటే నాకు చాలా ఇష్టం. రుక్కు గురించి మనం బాధపడవలసిందేమీ లేదు. తనకు ఆశ్రయమివ్వగల బాబాయి చింతలపల్లిలో వుండనే వున్నారు."

వాసవి మాటలు నాకెంతో ఊరట ను

# స్నేహబంధం

కల్గించాయి అవును ... సెలయేటిలో నీటి బుడగ లాంటిదీ జీవితం. ఆ బుడగ ఎప్పుడు పేలి పోతుందో ఎవరికి తెలుసు ? ఎందరో మహనీయులు తమ జీవితాల్ని త్యాగం చేశారు. పదిమందికి తోడ్పడే విధంగా శ్రమించి, మార్గదర్శకులయ్యారు. అలాగే రుక్మిణి .. గ్రామసేవికగా . . గ్రామోద్ధరణకు పూనుకుందంటే నాకూ చాలా ఆనందంగ వుంది. మూడురోజుల్లో వాసవితో నా స్నేహం పటిష్ఠమైంది. బి. ఏ. ఫైనలియర్ ఎగ్జామ్స్ బాగానే వ్రాయగలిగాను. పరీక్షలు అయిపోయాయి. బావగారికి వైజాగ్‌కు ట్రాన్స్‌ఫరయింది. అక్కయ్యతోపాటే నేనూ వెళ్ళిపోవాలి కాని .. మంజు, వాసవి, సుధేష్ణలను విడచి వెళ్ళాలంటే నాకెంతో బాధగ అన్పించింది. ఇంకా రెండు రోజుల్లో వెళ్ళపోబోతున్నాను. ఎక్కువసేపు సుధేష్ణ వాళ్ళింట్లోనే గడపసాగాను.

"మీరు ఎవరినయినా ప్రేమించారా ?" హఠాత్తుగా నన్నడిగింది వాసవి.

ఇంతవరకూ నేను ప్రేమ గురించి ఆలోచించ లేదు. వాసవి వేసిన ప్రశ్నతో ఆలోచించడం మొదలు పెట్టాను

"ఇప్పటివరకూ . . నా హృదయ పూర్వకంగా ఎవరినీ ప్రేమించలేదు. కాని ... యిక్కడకు వచ్చిం తర్వాత సుధేష్ణ, రుక్కు, మంజుల పరిచయంతో నాలో ఏదో మార్పు. ఇక్కడి వాతావరణం నన్నొక ప్రేమరాగిణిగా మార్చింది నాలోని జడత్వం కరిగి పోతూవుంది." ఆ మాటే వాసవితో చెప్పాను.

"మీరు ఏమీ అనుకోకపోతే ఒక్కమాట. ప్రేమకోసమని ఎవరినీ ప్రేమించకండి తాజ్ ... మీరు మీ జీవితాన్ని ప్రేమించండి. అప్పుడే మీరందరినీ అభిమానించగలరు. జీవితాన్ని పొందగల్గుతారు."

వాసవి మాటలు నా బుర్రకెక్కలేదు. సుధేష్ణ వాసవిని మందలించింది ఏమిటా మాటలని.

"నన్ను చెప్పనియ్యి అక్కయ్యా ... ప్రేమించి, మోసపోయిన నువ్వు ... ఆ ప్రేమను పొందలేక, మరచిపోలేక అలమటిస్తుంటే నేను చూడలేను. నీ జీవితం ఒక మగాడి అహంకారానికి బలయి పోయింది. ప్రేమలూ — పెళ్ళిళ్ళూ నవల్స్‌లో ఉన్నంత థ్రిల్లింగ్‌గానూ, సినిమాల్లో ఉన్నంత ఆనందంగానూ ఉండవు. వాస్తవానికీ, ఊహకూ ఉన్న మధ్య దూరాన్ని జతపరచేది ప్రేమ. ఆ బంధం తెగిపోతే ..మిగిలేది శూన్యమే కదక్కయ్యా" అంటూ మౌనంగా వుండిపోయింది వాసవి.

సుధేష్ణ ఏమీ మాట్లాడకుండా తన రూమ్‌లోకి వెళ్ళిపోయింది. నాకేమిటో ఏమీ అర్థం కాలేదు. ఆ తర్వాత వాసవి నాతో చెప్పింది. సుధేష్ణ, శంకరం ప్రేమించుకొని, వర్ణాంతర వివాహం చేసుకున్నారు. ఆదర్శ వివాహమని అందరూ పొగిడారతనిని... కొద్ది నెలల కతని తల్లిదండ్రుల కతను చేసిన నిర్వాకం తెలిసొచ్చింది. తల్లితండ్రుల మాటకు ఎదురాడలేక సుధేష్ణను వదిలేశాడు. ఆ తర్వాత రుక్కూ, మంజుల స్నేహంతో యీనాడు సుధేష్ణ తన గతాన్ని మరచిపోగలుగుతోంది. సుధేష్ణ గత జీవితంలో యింత విషాదముందని రుక్కుకుగాని, మంజులకుగానీ తెలియదు. సుధేష్ణ పెళ్ళిలో వాసవి కూడా పాల్గొన్నదట. ఈ సంగతంతా చెప్పి వాసవి నాతో "ముంతాజ్... మీరు గమనించారో లేదో... అప్పట్నుంచి అక్కయ్య ఎక్కడ ఏ పెళ్ళి జరిగినా... చాలా బాధపడుతుంటుందా గతాన్ని తల్చుకొని గతాన్ని మరచిపొమ్మన్నా మరచిపోదు. పిచ్చిగా ప్రేమించింది. ఆ నేరానికి ఎంతో జీవితాన్ని కోల్పోయింది. ఈ రోజెందుకో ఉండబట్టలేక ప్రేమల గురించి, పెళ్ళిళ్ళ గురించి చర్చించి, అక్కయ్య మనస్సును బాధపెట్టాను ఈ విషయాలు మన సంభాషణలో దొర్లకపోతే బాగుండేది." అంటూ బాధపడింది.

*　　　*　　　*

మరునటి రోజు మంజూ, వాసవి యిద్దరూ కలసి గుడి కెళ్తున్నారు. నేను వాళ్ళతో కలిశాను గుడిలో దైవ దర్శనం చేసుకొని వెనుదిరిగిన వాసవి; "ఇలా మాతో గుడికి రావడం... మిమ్మల్నే చూశాను. మీరూ గుడికి వస్తుంటారా ?" ఆశ్చర్యపోతూ నన్నడిగింది.

"ఎప్పుడూ వెళ్ళలేదు. మీతోపాటు నడిచాను కదా అందుకని యిలా వచ్చాను. మాలో గుడి కెళ్ళడం ఉండదు." అంటూ వివరించాను

ముగ్గురం కలసి కాలువగట్టుమీద కూర్చున్నాం నిర్మలంగా స్వచ్ఛంగా వున్న తటాకంలో నీలిమబ్బుల నీడలు అందంగా కన్పిస్తున్నాయి "రేపు ఉదయాన్నే వెళ్ళిపోతున్నాను." నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ అన్నాను. మళ్ళీ నిశ్శబ్దం ముగ్గురం ఒక్కటే ఆలోచిస్తున్నాము. ముగ్గురిలోనూ ఒక్కటే భావన. మళ్ళీ ఎప్పుడు ఎలా కలుస్తామో అన్నదే. వాసవి నా కోరికమీద —

"వో హరే తాల్ మిలే నదీకె జల్‌మే
ఏదీ మిలే సాగర్‌మే
సాగర్ మిల్ కౌన్‌సే జల్‌మే కోయీ జానేనా ?!"

పాట పాడి విన్పించింది. ఆ పాటలో ఏదో వేదాంతం, రాగంతోపాటు కదిలి నా మనస్సును తాకింది. ఏ క్షణంలో ఏమవుతుందో ఎవరికి తెలుసు ? ఎంత మంచి భావుకత్వం ఆ పాటలో యిమిడివుందో ?!

ఇక్కడికి వచ్చినప్పుడు వీళ్ళ పరిచయాన్ని నేను కలగనలేదు. ఇప్పుడు ఈ మధుర క్షణాలనుంచి దూరంగా వెళ్ళిపోతున్నాననే నా బాధ మరింతగా ఎక్కువయింది. వాసవి ఉత్తరాలు వ్రాస్తూండమని చెప్పింది. రుక్కును కలసుకోలేకపోయాను. మంజూ, సుధేష్ణలతో చెప్పి యింటి దోవపట్టాను. ఉదయాన్నే ఆ చోటు విడచి, వైజాగ్‌కు వచ్చేశాము. మళ్ళీ క్రొత్త జీవితం. . క్రొత్త పరిచయాలు. అయినా ఆ ముగ్గురి స్నేహం నన్నెంతగానో ఆకట్టుకుంది.

*　　　*　　　*

కాలం ఎవరినిమిత్తం లేకుండా సాగిపోతూ వుంది. వాసవి దగ్గర్నుంచి ఉత్తరాలు వస్తున్నాయి. మంజుల దగ్గర్నుంచి వెడ్డింగ్ కార్డ్ వచ్చింది. కాని. నేను వెళ్ళలేకపోయాను పెళ్ళయింతర్వాత భర్తతోపాటుగా అమెరికా వెళ్ళిపోయిందట. రుక్కు, సుధేష్ణల గురించి నాకేమీ తెలియదు కొంత కాలానికి వాసవి నుంచి లెటర్స్ రావడం ఆగిపోయాయి. ఆ తర్వాత విషయాలేవీ నాకు తెలియలేదు. బావగారి రికమెండేషన్‌మీద నాకు టైపిస్టుగా గవర్నమెంట్ జాబ్ వచ్చింది. సుధేష్ణ, వాసవి, రుక్కుల గురించి ఆలోచించడం మానివేశాను.

ఒకరోజు నా ఫ్రెండ్ సునీతకు సెండాఫ్ యివ్వడానికి రైల్వే స్టేషను కెళ్ళాను రైలెక్కి బ్యాగ్స్ సర్దుకుంటున్న సునీతతో మాట్లాడుతూ నుంచున్నాను. అక్కడ.. బెర్తుమీద కూర్చొని.. వాసవి కన్పించింది. నేను గుర్తుపట్టలేకపోయాను. వాసవి ప్రక్కనే అయిదు సంవత్సరాల పాప వుంది. తనే నన్ను గుర్తుపట్టి పిలిచింది "మీరు.. ముంతాజ్ కదూ!" ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాను.

"అవును... మీరు...మిమ్మల్ని...ఎక్కడో..." నా మాట పూర్తికాకుండానే "నేను... వాసవిని... గుర్తుకువచ్చానా ? సుధేష్ణక్కయ్య యింట్లో చూశారు." అప్పుడు వాసవిని గుర్తించగలిగాను వాసవి చాలా మారిపోయింది. ఆ ఐదు నిమిషాల్లో వాసవి నాతో సుధేష్ణ గురించి, రుక్కు గురించి చాలా విషయాలు చెప్పింది. నాకదంతా ఓ కథలా అన్పించింది. మౌనంగా వాసవి చెప్పేదంతా విన్నాను.

చింతలపల్లి కెళ్ళిన రుక్కుకు... అక్కడే నివసిస్తున్న ఓ ఉద్యోగితో పరిచయం కలిగిందట. ఆ వ్యక్తి తల్లిదండ్రుల సమక్షంలో రుక్కు పెళ్ళి జరిగిందట. సుధేష్ణగాని, వాసవిగాని ఆ పెళ్ళికి వెళ్ళలేదుట. మంజుల అమెరికాలోనే స్థిరపడిపోయిందంట

[40వ పేజీ చూడండి]

## గుడ్డి దీపం

హుమ్మని హుంకరించి మీదికురికిన హోరుగాలిలో,
కన్ను పొడుచుకున్నా దారి, తెన్ను
కానరాని గాఢాంధకారంలో,
నా గుడ్డి దీపం కొండెక్కిపోతుందేమోనని,
మిన్నే విరిగి మీద
విరుచుకు పడుతుందేమోననీ
గుండె అదిమి పట్టుకుని
విపరీత భీతితో, వేదనతో
విలవిల లాడి, ఎన్నెన్నో విధాల
అలమటించాను నా చిన్ని గుడ్డి దీపం కోసం!
అహా! నా భయమే బుసకొట్టి
నన్ను గట్టిగా కాటు వేసింది!
చిట్టచివరికి అనుకున్నదంతా అయిపోయింది!
ఆ గగనమే నా మీద విరుచుకుపడింది!
అంతలోనే, ఔరా! కోటి కోటి
తారక లొక్కమారుగా, చిరునవ్వులయి,
ఆరని దివ్వెలయి వెలిగి,
కళ్ళ ముందు నిలిచి, కలకల లాడుతూ
తిన్నని చక్కని రాజమార్గమే
నిర్దేశించాయీ అర్ధరాత్రి వేళ!

— పి గణపతిశాస్త్రి

